తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్గం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
13 ఏప్రిల్ 2025
సంపుటి : 287
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 12 తరంగాలు**
తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో

-మిగతా 2 లో



# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్ లైన్

### 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

- మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి
- సుప్రీం తీర్పుతో 10 బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల

ఆలస్యం అయితే కారణాలు రాష్ట్రాలకు చెప్పాలి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 తరంగాలు**
రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది.

-మిగతా 2 లో



# దేశంలో ఉగ్రదాడులు జరిగే చాన్స్

- రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 తరంగాలు**
: దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే

-మిగతా 2 లో



## ప్రైవేట్ వరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 12 తరంగాలు**
ప్రైవేటు వరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టు లో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత

-మిగతా 2 లో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతికి బెదిరింపులు

- చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు



**హైదరాబాద్, ఏప్రిల్ 12 తరంగాలు**
కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని

-మిగతా 2 లో

## ప్రమాదంలోనే పాస్టర్ ప్రవీణ్ మృతి



- పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు
- ప్రమాదంలోనే మరణించాడు
- ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
- వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్

**రాజమండ్రి, ఏప్రిల్ 12 తరంగాలు**
పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు.

-మిగతా 2 లో




## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

**తిరుపతి, ఏప్రిల్ 12 తరంగాలు**
జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు

-మిగతా 2




## ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల

- ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత
- ఫస్టియర్‌లో 85శాతం..సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్
- 71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయి
- సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల

**అమరావతి,**
ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు.

-మిగతా 2 లో

## డీజీటల్ పేమెంట్స్‌కు అంతరాయం


### సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు




**హైదరాబాద్, ఏప్రిల్ 12 తరంగాలు**
డిజిటల్ పేమెంట్ సర్వీసులకు అంతరయాం ఏర్పడింది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ మొరాయించిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హౌటళ్ల వద్ద.. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా..

-మిగతా 2 లో

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం



- -బంగారం ధరలకు భారీగా రెక్కలు
- -ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు

**న్యూఢిల్లీ,**
అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో

-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్ లైన్

(మొదటి తరువాయి)

415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతికి బెదిరింపులు

(మొదటి తరువాయి)

ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా – రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రమాదంలోనే పాస్టర్ ప్రవీణ్ మృతి

(మొదటి తరువాయి)

ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ ఫుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళుతుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.

## ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

పభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

(మొదటి తరువాయి)

జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

(మొదటి తరువాయి)

ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీవట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

## దేశంలో ఉగ్రదాడులు జరిగే చాన్స్

(మొదటి తరువాయి)

స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు–గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ– టె–ర్రరిజం స్క్వాడ్ (ఏటీ–ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

## ప్రైవేట్ వరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

(మొదటి తరువాయి)

న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు.

## డీజీటల్ పేమెంట్స్‌కు అంతరాయం

(మొదటి తరువాయి)

ఎర్రర్ అని లేదా పెండింగ్ అని చూపించాయి. దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వచ్చినట్లు– సోషల్ మీడియా యూజర్ల ద్వారా తెలిసింది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు– తెలుస్తోంది. పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత .. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ఎ÷–లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

(మొదటి తరువాయి)

3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు– చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





-దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే...

-రైతు భరోసా తో పాటు సన్నాలకు 500బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే...

-రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు...





**వర్ధన్నపేట ప్రతినిధి,ఏప్రిల్ 12, తరంగాలు :** రైతులు క్షేమంగా ఉండాలి... రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ అందిస్తుందని,రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ నందు ఐ.కే.పీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు.రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం,సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం అమ్మిన రైతులకు రెండు,మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోడెం యాకయ్య చిత్రపటానికి
# మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 12, తరంగాలు:** మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి తండ్రి మోడెం యాకయ్య చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులర్పించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి తండ్రి మరియు టీ న్యూస్ జర్నలిస్ట్ మోడెం రఘుమాధవ్ తాతయ్య మోడెం యాకయ్య(85) ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మోడెం యాకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట మాజీ సర్పంచులు పెంచాల కుమారస్వామి, రాయపురపు కుమారస్వామి, నాయకులు నాంపెల్లి కుమారస్వామి, పెద్దగోని కవిరాజు,కత్తి వేణు, జోగుల కుమారస్వామి,సట్ల కుమారస్వామి,రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





## మోడెం యాకయ్య చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట ప్రతినిధి, 12ఏప్రిల్, తరంగాలు:** ఇటీవల మృతి చెందిన మోడెం యాకయ్య చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి తండ్రి మరియు టీ న్యూస్ జర్నలిస్ట్ మోడెం రఘుమాధవ్ తాతయ్య మోడెం యాకయ్య(85) ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మోడెం యాకయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి,నాయకులు పులి శ్రీనివాస్,మైదం బుచ్చిమల్లు, మల్లెపాక సమ్మయ్య, నాంపెల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,12 ఏప్రిల్, తరంగాలు:** జిల్లాలో జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని సంగెం,పర్వతగిరి, గీసుగొండ,నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆదనవు సంధ్యారాణి,డి ఆర్ ఓ విజయలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం హెచ్ ఏ ఐ.దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్,జాతీయ రహదారుల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య






**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణం శనివారం రోజు యాదగిరిపల్లి చౌరస్తాలో రోడ్డు బాగో లేక కొన్ని రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి శుక్రవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే శనివారం రోజు ఉదయం రోడ్డు మరమ్మతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల,టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.రోడ్డు మరమ్మతులు, ప్రారంభించినందుకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలేరు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మొగలగాని మల్లేశం గౌడ్. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ చింత కింది చంద్రకళ, డైరెక్టర్లు బీజని జాంగిర్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ దారెడ్డి శేఖర్ రెడ్డి, పిల్లల మరి శంకరయ్య, దారి జోగయ్య ధార బాలసామి,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కార్యదర్శి గాజుల దశరథ, గాజుల వెంకటేష్, అమాలి సంఘం అధ్యక్షులు ఆల్ల సత్తయ్య, గాజుల శివ కోటయ్య, గాజుల చంద్రయ్య, గాజుల ఐలయ్య, గాజుల సత్తయ్య, గాజుల వెంకటేష్, రైతులు కొంతం మురళి, కాంద్రాజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతి శ్రీఅభయాంజనేయస్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చల్లూరు గ్రామంలో శ్రీ గణపతి మరియు శ్రీ అభయాంజనేయ స్వామి వారి పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి, గ్రామ తాజామాజీ సర్పంచ్ వీరారెడ్డి, నాయకులు బోల్ల కొండల్ రెడ్డిలు వారు అభయాంజనేయ స్వామి వారికి పూజలు చేసిన అనంతరం అర్చకులు గ్రామ నాయకులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.

## బుడగ జంగాల కుటుంబంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్న బియ్యంతో భోజనం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బుడగ జంగాల కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న "సన్నబియ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి ఇంట్లో భోజనం చేస్తూ సన్నబియ్యం పథకంతో పాటు ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తునట్లు తెలిపారు. ఈ సన్నబియ్యం తింటూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# పేదలకు కడుపునిండా భోజనం అందించడానికే సన్న బియ్యం పథకం









### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 12, తరంగాలు:** పేదలకు కడుపునిండా భోజనం అందించడానికే సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో సెర్ప్ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని డిఆర్డిఓ డిఆర్డిఓ కౌసల్య దేవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి ప్రారంభించారు. అనంతరం తెల్లరేషన్ కార్డ్ దారు మెరుగు రాధిక-రమేష్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. అనంతరం సన్నబియంతో మంచి భోజనం పెట్టిన ఆడబిడ్డ మెరుగు రాధిక -రమేష్ లకు ఎమ్మెల్యే నాగరాజు , జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బట్టలు పెట్టి గౌరవించారు. రాష్ట్రంలో ఉన్న ధనిక, పేద అనే తేడాలేకుండా అందరికీ కంచాల్లో ఇక సన్న బియ్యమే ఉండేలా.. ఇందిరమ్మ రాజ్యంలో సన్న బియ్యం పంపిణీ పథకంతో సామాజిక విప్లవానికి నాంది పలికిన సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం అందించాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోసాల వెంకన్న గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపి కుమార్, జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

### సిపిఎంమండల కార్యదర్శి వేముల బిక్షం



**ఏప్రిల్ 12, తరంగాలు:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పరిధిలో కూరెళ్ళ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ శుంకం పేరిట పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినను దేశంలో పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలు గంజి నీళ్లుకాచుకొని బ్రతకె పరిస్థితులలో లేరని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 11 సంవత్సరాలలో వంట గ్యాస్ ధర 130% 51 శాతం పెట్రోల్ 74% డీజిల్ ధర పెరిగిందన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం వలన పేదలు, మధ్యతరగతి ప్రజలపైన అధిక భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ గతంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉజ్వల యోజనలో ఇచ్చిన గ్యాస్ ధరల పెంపు జరగలేదని కానీ ఈసారి కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల వినియోగదారులను సైతం గ్యాస్ ధర పెంచిందని దీనివల్ల సమాజంలో అట్టడుగున ఉన్న పేదలు ఎస్సీ ఎస్టీ, బీసీలపై చాలా ప్రభావం చూపుతుందని పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడం వలన ప్రత్యక్షంగా నిత్యాస సరుకుల ధరలు పెరుగుతాయి అన్నారు కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, మద్రిపల్లి మల్లయ్య, పొన్నం రాజమల్లు, మారుపాక సత్త య, భాష బోయిన నరసయ్య, బూరుగు బాసయ్య, కూరెళ్ళ పాపయ్య, కూరెళ్ల నరసయ్య, కూరెళ్ళ నాగయ్య, తుమ్మలగూడెం గీత, కూరెళ్ళ మారమ్మ, నార్కెట్పల్లి లక్ష్మి, కూరెల సున్నిత, పొన్నం అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

### బొమ్మలరామారం మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల జర్నలిస్టులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి తమ తమ పత్రికలలో ప్రచురితం చేస్తూ ప్రజల ముందుంచుతున్న విలేకరులకు పట్టాలివ్వడం ఆనందదాయకంగా భావిస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం ఆశ చూపి ఇళ్ళ స్థలాలు ఇస్తామని మభ్య పెడుతూ కాలయాపన చేసిందని గుర్తు చేశారు. ఏళ్ల తరబడి వేచి చూస్తున్న విలేకరులకు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో తన చేతుల మీదుగా పట్టాలు అందజేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇవే కాదు నియోజక వర్గంలో పని చేస్తున్న విలేకరులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం పేదల పక్షాన ఉండే ప్రభుత్వం కాబట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా తోడ్పాటును అందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.







**చెన్నారావుపేట ఏప్రిల్ 12 (తరంగాలు)**
శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దర్శించుకున్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శనివారం గుడి చైర్మన్ ఊడుగుల వేణు ఆధ్వర్యంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ వట్టే తిరుపతి రెడ్డి,వ్యవసాయ శాఖ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్. జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ రమేష్ , తోకల శ్రీనివాస్ రెడ్డి, నన్నే బోయిన రమేష్ ,మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి. సిద్ధన మంచాల సదయ్య, అందే వెంకటేశ్వర్లు మాజీ కాంగ్రెస్ సర్పంచ్, పెరుమాండ్ల లక్ష్మారెడ్డి, రమేష్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బల్గూరి నరేందర్ రెడ్డి, అనుమాండ్ల నాగరాజ్ , దొనకొండ కర్ణాకర్ రెడ్డి, రూపిక, శ్రావణ్ , పెరుమాండ్ల సుదర్శన్ రెడ్డి,సమ్మెట బిక్షపతి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే భరత్ కుమార్ రెడ్డి, సామల సంపత్, కుంట తిరుపతి, పోలాటి గణపతి రెడ్డి, గుల్లపల్లి రమేష్, బొమ్మెర కుమ్మాలు, పులి సారయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు
# బిజెపి నాయకుల పరామర్శ



**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 12,తరంగాలు:**
మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి ని బిజెపి నాయకులు పరామర్శించారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి తండ్రి మరియు టీ న్యూస్ జర్నలిస్ట్ మోడెం రఘుమాధవ్ తాతయ్య మోడెం యాకయ్య(85) ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకట రమణ మృతుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వీరితో పాటు బిజెపి నాయకులు నాంపెల్లి యాకయ్య, రాయపురపు కుమారస్వామి, సట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# గిరబోయిన గూడెంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

### కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం మోహన్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం గిరబోయినగూడెం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మోట కొండూరు మాజీ వార్డు సభ్యులు గిరబోయిన మల్కయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గిరిబోయిన నరసింహా, డీలర్ మైసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలో మహేందర్, ఇట్టబోయిన చిన్నాలు, గిరబోయిన సుదర్శన్, లింగాల పాండు, జనగల శ్రీను, బైక్ హుస్సేన్, బోళ్ల మల్లయ్య, గిరబోయిన నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెసు పార్టీ తలపెట్టిన జైబాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**
ఏఐసీసీ , పీసీసీ ,డీసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు తుర్కపల్లి మండలంలోని తిర్మలాపూర్, వీరారెడ్డిపల్లి గ్రామాలలో పాదయాత్ర చేపట్టడం జరిగింది. పిదప అంబేద్కర్ మరియు గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల,జిల్లా నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఇరు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం శనివారం రోజున గౌరయపల్లి గ్రామానికి చెందిన వడ్ల కొండ మల్లయ్య గుండెపోటుతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అతని మృతదేహానికి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు.మరియు రాజాపేట మండలం కొత్తజాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మీపతి రోడ్డు ప్రమాదంలో గాయపడగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అతడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.వీరివెంటా మండల కాంగ్రెసు పార్టీ నాయకులు ఉన్నారు.

## మృతుడు కొత్తూజు శ్రీధర్ చారి కుటుంబానికి5 50 కిలోల బియ్యం అందచేత

### అందించిన జననీ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన క్రీ.శే కొత్తూజు శ్రీధర్ చారి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో ఆ విషయం తెలుసుకున్న జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, 50కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనని స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ జరిగిన సంఘటన విషయములో చింతిస్తూ,రాబోయే రోజులలో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండదండాలుగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జననీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పేరపు ఆనంద్,చైర్మన్ మైదాం భాస్కర్ ,కన్వీనర్ కుంతావత్ కమలాకర్,మరియు సంస్థ సభ్యులు జూకంటి సిద్దులు, జూకంటి సంపత్,ఊళ్లోజు సురేష్, బల్ల హరీష్,జూకంటి క్రిష్ణ,మద్దూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం







## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట ప్రతినిధి,ఏప్రిల్ 12,తరంగాలు:** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామం నందు పౌర్ణమి గ్రామైక్యా సంఘం (ఐకేపీ) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డివో కౌసల్య తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు.ఈ సన్న బియ్యం తో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి దాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న



మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి




రాజిరెడ్డి, మండల పార్టీ విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎద్దు సత్యనారాయణ,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏపీ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఎంపీడీవో, ఎంఆర్ఓ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుల నుండి నా భూమిని కాపాడండి.

## బాధితుడు ఎంబాడి శంకర్ వేడుకోలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12,(తరంగాలు)** చింతగట్టు గ్రామ శివారు లోని సర్వేనెంబర్ 82/డి.ఈలో ప్లాట్ నెంబర్లు 6 అండ్ 7 గల ప్లాట్లు వాటి కొలతలు 20 ఐ 90 ఫీట్లు గల 400 గజాల స్థలాన్ని వారి నాన్న కీర్తిశేషులు ఎంబాడి రాజయ్య తండ్రి భూమయ్య 1999లో ప్లాట్ నెంబర్ 6 కొనుగోలు చేసి ఉన్నారు 2010లో ప్లాట్ నెంబర్ 7 కొనుగోలు చేసి ఉన్నారు.దానికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ తన దగ్గర ఉన్నాయన్నారు.వారి నాన్న 2020లో అట్టి 400 గజాలను కుమారుడైన ఎంబాడి శంకర్ కు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినారు.తాను గత 15 సంవత్సరాల క్రితం నుండి 400 గజాలలో రేకులతో ఇంటి నిర్మాణం చేసు కుంటిని ఇంటి నంబర్ 29-1-261/B కలిగి ఉన్నారు, ఇట్టి స్థలంలో గేదెలను పోషించుకుంటు తమ కుటుంబం జీవనం కొనసాగిస్తున్నాను.అట్టి రేకుల షెడ్డు ఇంటికి రెండు విద్యుత్ మీటర్లను అమర్చుకుని,కరంట్ బిల్లు, ఇంటిపన్ను,నల్లా బిల్లు చెల్లిస్తున్నానన్నారు.ఇటీవల నూతన ఇంటి నిర్మాణం కొరకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఇంటి పర్మిషన్ ఫిబ్రవరి నెల రెండవ తారీఖు 2025 లో ఇంటి పర్మిషన్ తీసుకొని మున్సిపల్ నిబంధన ప్రకారం ఇల్లు నిర్మించుండగా భూకబ్జాదారులైన చింతగట్టు గ్రామానికి చెందిన యువకులు వెంగళ రవికుమార్ గర్నేపల్లి అరవింద్,తోపెల వినయ్ కుమార్,మరో ఇద్దరు యువకుల సహకారంతో మస్తే భక్తి జయ్ సోలోమన్ రాజ్ తండ్రి జాన్ రాజ్ సర్వే నెంబర్ 78,79 లో ప్లాట్ నెంబర్ 6 గల 200 గజాలు ప్లాట్ కొలతలు 33 54.5 శివ ప్రియ వెంచర్ లో చింతగట్టు శివారులో 2003లో



రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సోలోమన్ రాజ్ తన యొక్క స్థలాన్ని తనదంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు. ఇటీవల వెంగల రవికుమార్, గార్నేపల్లి అరవింద్, తోపెలా వినయ్ కుమార్ లు తన వద్దకు వచ్చి 10 లక్షలు డిమాండ్ చేయగా తాను ఇవ్వనందుకు తనని ఈ విధంగా సోలోమన్ రాజ్ చే బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరించడం, చంపుతామని హెచ్చరించారన్నారు. ఇందుకు ఇద్దరు సాక్షులు కూడా ఉన్నారన్నారు. ఇట్టి విషయమై 30.3.2025 రోజున కే.యూ.సి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పై ముగ్గురిపై, యం. జయి సొలో మన్,సుమన్, సునిల్ పై కేసు నమోదు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు భూ కబ్జాదారుల నుండి అట్టి భూమిని కాపాడాలని తనకు న్యాయం చేయాలని బాధితుడు శంకర్ వేడుకుంటున్నారన్నారు.

## అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరణ

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాజీమంత్రి మోత్కుపల్లి చేతుల మీదుగా ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో శనివారం రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

-రేషన్ కార్డులో ఉన్న ప్రతి నిరుద్యోగికి అవకాశం కల్పించాలి
-ఏఐవైఎఫ్ ఆత్మకూర్ మండల కార్యదర్శి మహ్మద్ నయీమ్ డిమాండ్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** రాజీవ్ యువ వికాస్ తేదీని మరో 10 రోజులపాటు పెంచాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహ్మద్ నయీమ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కింద రుణాలు మంజూరు చేయడం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం గత రెండు రోజులుగా సర్వర్ డౌన్ వల్ల పనిచేయకపోవడం మూలంగా అనేకమంది ఆశావాహులు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కావున మరో 10 రోజులు దరఖాస్తు తేదీని పొడిగించడంతో పాటు తహసిల్దార్ కార్యాలయాల్లో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెనువెంటనే ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మండల కార్యదర్శి మహ్మద్ నయీమ్ డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీ చివరి తేదీ ప్రకటించినప్పటికీ చివరి మూడు రోజులు ప్రభుత్వ సెలవులు కావడం పదవ తారీకు నుండి సర్వర్ బిజీ వల్ల అప్లికేషన్ తీసుకోకపోవడం లాంటి అనేక ఇబ్బందులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. స్వరాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని భావించినప్పటికీ నిరుద్యోగశాతం పెరిగిందే తప్ప తగ్గలేదని ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించలేక పోయినప్పటికీ స్వయం ఉపాధి చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని కానీ నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం మంజూరు అయినప్పుడే ఈ పథకం యొక్క ఫలితం కనిపిస్తుందని అన్నారు. అలాగే గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అనేక కుటుంబాలు వాళ్ల పిల్లలకు పెళ్లిళ్లు అయి ఎవరి కుటుంబం వారుగా జీవిస్తున్నప్పటికీ రేషన్ కార్డులు లేక ఒక రేషన్ కార్డుకు ఒకరే దరఖాస్తు చేసుకోవాలని నిబంధనతో మిగతా కుటుంబ సభ్యులు అనర్హులుగా మారుతున్నారని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా వాదంతో ఆలోచించి రేషన్ కార్డుకు ఒక్కరు అనే నిబంధనను సడలించి పెళ్లిళ్లు చేసుకొని వేరే కుటుంబముగా జీవిస్తున్నటువంటి ఆ కుటుంబ పెద్దను రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హుడిగా చూస్తే అనేక కుటుంబాలు లాభపడే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు




వనజీవి రామాయ్యకు ఘన నివాళులు అర్పించిన పర్యావరణ ప్రేమికులు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శనివారం రోజు ఖమ్మంలో మరణించిన ప్రకృతి ప్రేమికులు పద్మశ్రీ వనజీవి రామయ్య చిత్ర పటానికి పర్యావరణ ప్రేమికులు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవితంలో కోటికి పైగా మొక్కలు నాటి పచ్చదనానికి నిలువెత్తు రూపం అయినా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మరణం బాధాకరం అని భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన, తాపత్రయం పల్లెలు, పట్టణాలు, రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రకృతి ప్రేమికులు నల్ల చంద్ర స్వామి మాదిగ,కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నగేష్, కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి, పైళ్ల పద్మా రెడ్డి, శ్రీధర్, కసరాబోయిన సత్తయ్య, బత్తిని నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు. ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. వారితోపాటు తాడూరు బిక్షపతి, కూర శివ, బెండ శ్రీకాంత్, గుర్రాల సురేష్, మోసం సంతోష్, కంసాని సతీష్, హీరే కార్ రమేష్, తాడూరి మల్లేష్ తాడూరి నరసింహ, సామల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో చలివేంద్రం ప్రారంభోత్సవం.



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో చలివేంద్ర కెంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ భీర్ల అయిలయ్య మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా కోపరేటివ్ డెవల్పమేంట్ చైర్మన్ బంద్రు శోభారాణిలు చలివేంద్రన్ని ప్రారంభించారు. అనంతరం సంస్థను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆలేరు పట్టణ ప్రజలకు మండలానికి చెందిన వివిధ గ్రామాల నుంచి ప్రజలు వారి వారి పనుల రిత్యా నిత్యం ఆలేరుకు వచ్చి పోయే ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇలాంటి మంచి పనులు ప్రజలకు ఉపయోగ కరమైన కార్యక్రమాలు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఈలాంటి కార్యక్రమాలు మరేన్నో చేయ్యలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అద్యక్షులు కోంద్రాజు వెంకటేశ్వర రాజు, ఉపాధ్యక్షులు కూళ్ళ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, ట్రెజరర్ చిక్క శ్రావణ్ కుమార్, సంస్థ సభ్యులు దూసరి మురళి, బండి శ్రీనివాస్, సంద ఉప్పలయ్య, మలోత్ శ్రీను నాయక్, గల్మ రాజిరెడ్డి, గాజుల వెంకటేష్, అంగడి అంజనైయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం బొడ్రాయి, గ్రామ దేవతల బోనాలు ఆహ్వానం.



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు, బొడ్రాయి గ్రామ దేవతల బోనాలు తేదీల ప్రకటన పై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్ అధ్యక్షతన గ్రామ పెద్దలు అఖిల పక్ష నాయకులు సమావేశం శనివారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూజారి పానుగంటి బాల గంగాధర్ పంతులు కింది తేదీలు ప్రకటించడం జరిగింది.తేదీ: 30/04/2025 బుధవారం రాత్రి 07:15 గంటలకు శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రారంభ పూజలు విఘ్నేశ్వర స్వామి పూజా , రక్షా బంధనం. తేది: 01.05.2025 గురువారం రోజు ఉదయం 08:15 గం.లకు విఘ్నేశ్వర పూజ రక్షాబంధనం స్వస్తి వాచనము అభిషేకములు అంకురారోహణము బలిహరణము హోమము మంత్రపుష్పము హారతి. ఉదయం 11:15 ని"లకు గరుడ బలి ధ్వజారోహణము. రాత్రి 08:15 గం.లకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం. తేదీ: 02.05.2025 శుక్రవారం రోజున ఉదయం 09:15 ని"లకు బలిహారణం హోమం. రాత్రి 08:15 ని"లకు రథ హోమము దిష్టి కుంభములు.రాత్రి 09:15 గం.లకు రథోత్సవం స్వామివారి ఊరేగింపు. తేదీ: 03.05.2025 శని వారం రోజున ఉదయం 06:05 ని"లకు, హోమము పూర్ణాహుతి హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ దోపోత్సవము. తేదీ: ఉదయం 8:30 ని"లకు బొడ్రాయికి అభిషేకములు, ఉదయం 10:00 గంటల నుండి ఆడపడుచులచే బొడ్రాయికి జలభిషేకం చేయబడుట. అనంతరం మారెమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, కట్ట మైసమ్మ, దేవతలకు ఎవరి వీలును బట్టి ఎవరి అంతట వారు బోనాలు సమర్పించుకోవాలి. తేదీ: 04-05-2025 ఆదివారం రోజున, బొడ్రాయి, ఎల్లమ్మ, సాగుబాయి మైసమ్మ, దేవతలకు ఎవరి వీలును బట్టి ఎవరి అంతట వారు బోనాలు సమర్పించుకోగలరు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాలక మండలి సభ్యులు, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రోజు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ చలోబస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టలోని పలు వార్డులను అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వ హాస్టల్ లను సందర్శించి సమస్యలు తెలుసుకుంటున్న సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి వైజయంతి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.వారితో కలిసి వార్డులలోను, అంగన్వాడి కేంద్రాలను, బాగులేని డ్రైనేజిలను, పాడైపోయిన రోడ్లను ,రేషన్ కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ వివిధ శ్రేణులు పాల్గొన్నాయి.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర







**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయయాత్ర శోభయాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా భువనగిరి పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై భువనగిరి పట్టణంలో పురవీధుల గుండా తిరిగి జగదేవపూర్ రోడ్డులో గల అంజనాద్రి హనుమాన్ దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన హనుమాన్ కథ ప్రవక్త సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అడికే కార్తీక్ మాట్లాడుతూ హిందూ సమాజంపై రకరకాలుగా జరుగుతున్న దాడులను హిందూ వ్యతిరేక శక్తులను ఎదుర్కొని తిప్పికొట్టే విధంగా యువకులు సిద్ధంగా ఉండాలని హిందూ సమాజంపై దాడి చేస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. హిందువులందరూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ మత మార్పిడులు ,లవ్ జిహాద్ లను, గోహత్యలను జరగకుండా అప్రమత్తంగా ఉండి తిప్పికొట్టాలని హిందువులు ఒక శక్తిగా సమాజంలో ముందుకెళ్లి దేశరక్షణ ధర్మరక్షణలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. శోభయాత్ర సందర్భంగా భువనగిరి డిసిపి అక్షాన్స్ యాదవ్ ప్రారంభస్థలం పెరుమాండ్ల హనుమాన్ దేవాలయానికి హాజరై పూజలు నిర్వహించారు. బజరంగ్దళ్ యాదాద్రి జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్ మాట్లాడుతూ వీరత్వం విశ్వరూపం చూపుదాం పౌరుషం పరాక్రమం ప్రదర్శించుదాం అని నినాదంతో చేపట్టిన వీర హనుమాన్ విజయ యాత్రను యువకుల శక్తి ప్రదర్శనతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భువనగిరి జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోల శ్రీనివాస్ గుప్తా, భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, జిల్లా కోశాధికారి చామ రవీందర్, మాతృశక్తి యాదాద్రి జిల్లా కన్వీనర్ అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్, సామాజిక సామరస్యత కన్వీనర్ కేమోజు మల్లికార్జున చారి, లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు, సత్సంగ్ ప్రముఖ్ పెద్ద గాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, భువనగిరి అంజయ్య, అర్చక పురోహిత జిల్లా ఆకుల అనిల్, వల్లబోజు సతీష్, రెడ్డబోయిన బాలరాజు, వివిధ ప్రఖండల అధ్యక్ష కార్యదర్శులు, బజరంగ్దళ్ సహ సంయోజక్, మార్క శ్రవణ్ నగర సంయోజక్ నమిలే నవీన్, బజరంగ్దళ్ కార్యకర్తలు మేకల భాను, జడల అక్షయ్, అవినాష్, పూస శ్రీనివాస్, కుచ్చుల గోపి, అరుణ్, కుచ్చుల రాఖి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, హిందువాహిని, ఏబీవీపీ ముఖ్య కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి రావ్ పూలే 198వ జయంతి





**బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో క్యాండిల్స్ తో నివాళులు**

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మండపం చౌరస్తా ఓల్డ్ సిటీ వద్ద బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 198 వ జయంతిని పురాస్కరించుకొని పూలే చిత్ర పటానికి క్యాండిల్స్ తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాము. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, శివాజీ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, ఓల్డ్ సిటీ పెద్దలు డబ్బేటి దయానంద్ గౌడ్,పంజాల శంకర్ గౌడ్, రంగా పరుశరామ్ గౌడ్, యువజన మిత్రులు పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులు ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**

యువత, విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు వడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామజిక వేత్త, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై



ప్రాణాలు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలన్నీ కల్లలు చేయవద్దని తెలిపారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు, పెద్దల,గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం రోజున ఆలయకమిటీ అధ్వర్యంలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి నిర్వహించడం జరిగింది. శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు మరియు గ్రామస్తులతో ఆలయంలో పూజలు చేసి గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండెగానీ ఐలయ్య గౌడ్,వివిధ పార్టీల నాయకులు యాస లక్ష్మారెడ్డి, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,బొబ్బల ఇంద్రారెడ్డి, యాస ఇంద్రారెడ్డి,గజరాజు కాశీనాథ్, జన్నాయికోడే నగేష్,బండారు సత్యనారాయణ, కోరే బిక్షపతి,పోతగాని మల్లేశం, సుల్తాన్ పురుషోత్తం, నర్సయ్య గౌడ్, దశరథ గౌడ్,గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ చిట్టేడి వెంకట్రాం రెడ్డి

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గ్రామాలు మొగిలిపాక, జంగారెడ్డిపల్లి, అప్పారెడ్డిపల్లి, గురునాథ్ పల్లి, గంగాపురం, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపురాజ్ పల్లిలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ చిట్టేడి వెంకట్రాం రెడ్డి. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ జడిగే బుచ్చయ్య , డైరెక్టర్లు ఆవుల స్వామి, కరి కంటి మల్లేశం, గిన్నెబోయిన నరసింహ, ఎస్ పద్మ, సంగి శెట్టి లక్ష్మమ్మ, చేకూరి మత్స్యగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సిఈఓ కృష్ణ, ఆఫీసు సిబ్బంది, ఆయాగ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## చలో వరంగల్ రజతోత్సవ భారీ బహిరంగ సభ పోస్టర్ రాజాపేట లో ఆవిష్కరణ

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో శనివారం రోజు చలో వరంగల్ రజతోత్సవ భారీ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఏప్రిల్నె 27వ తేదీన వరంగల్ జిల్లాఎల్కతుర్తిలో జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు కదలి రావాలని ఆలేరు తాజామాజీ శాసన సభ్యురాలు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునివ్వడం జరిగినది.దీనికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాగూర్ ప్రమోద్ సింగ్, ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్ గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్, గొల్లూరి శ్రీకాంత్, షాగర్ల పరమేష్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేష్, అబ్దుల్ ఆబిద్, పాల్గొన్నారు.

## గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గుర్రాల లక్ష్మమ్మ లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశామని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.వారితోపాటు తాడూరు బిక్షపతి, కూర శివ, బెండ శ్రీకాంత్, గుర్రాల సురేష్, మోసం సంతోష్, కంసాని సతీష్, హీరే కార్ రమేష్, తాడూరి మల్లేష్ తాడూరి నరసింహ, సామల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో స్వయంబు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగామం పాండు , బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ,భువనగిరి మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ , బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్క అశోక్,బొల్లెపల్లి అరవింద్, నీలం సుదర్శన్,గోద మల్లయ్య , ఎదునూరి లింగయ్య , మాణిక్యం, రాచమల్ల సందీప్, మకోల్ శివ, శ్రీరాం శరత్ , బత్క నవీన్, దేవరబోయిన జంగయ్య ,కొండల్, లింగస్వామి,అభినయ్,మహేశ్, ఎదునూరి నరేశ్, తదితరులు పాల్గొన్నారు .

## జాబ్ మేళాను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్**



**గణపురం ఏప్రిల్ 12 తరంగాలు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జాబ్ మేళా ను విజయవంతం చేయాలని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా జాబ్ మేళా విషయాన్ని తమ సహచరులకు స్నేహితులకు సమాచారం ఇవ్వాలని రాజేందర్ కోరారు. ఈ అద్భుత అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఖమ్మం రూరల్ సాయి గణేష్ నగర్ క్యాంప్ ఆఫీస్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ..



**పాలేరు ఆర్సీ 12ఎప్రిల్(తరంగాలు).** కూసుమంచి మండలం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ నేపథ్యంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి .ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంప్ ఆఫీస్‌లి వద్ద పాలేరు నియోజకవర్గముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి .

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## వన ప్రేమికుడు రామయ్య మృతి తీరనిలోటు

**బిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడత నాగరాజు**



**గణపురం ఏప్రిల్ 12 తరంగాలు:** పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య మృతి దేశానికి తీరని లోటని ప్రకృతి పరిరక్షణ పట్ల అపారమైన ప్రేమతో కోట్లాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించిన ఆయన జీవితం మనందరికీ స్పూర్తిదాయ కమని బిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడత నాగరాజు అన్నారు. సంతాపం తెలిపారు. శనివారం నాగరాజు మాట్లాడుతూఇంటి పేరుని వనజీవిగా మార్చుకొని హరిత విప్లవానికి రూపకర్తగా మారారని అన్నారు.ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ అసాధ్యమని విశ్వసించి, ఈ సిద్ధాంతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు రామయ్య అని ఆయన సేవలను కొనియాడారు.

# వనజీవి రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటు

**-తెలంగాణ, ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయింది.**

**-బహుజన మేధావి..... డాక్టర్ వివేక్.**


**-పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల డాక్టర్ వివేక్ సంతాపం ప్రకటించారు.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు**

"వృక్షో రక్షతి రక్షితః" అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదని అన్నారు.మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు.ప్రపంచ పర్యావరణ కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా వారు చేసిన త్యాగం అసమాన్యమైనదని అన్నారు.వనజీవి రామయ్య మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు.శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు డాక్టర్ వివేక్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ చైర్మన్



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తరంగాలు):** మండలం లోని తమ్మడపల్లి జీ గ్రామానికి చెందిన పులిగిల్ల మల్లయ్య-ఎల్లమ్మ దంపతుల చిన్న కుమారుడు నరేష్ యాదవ్ వివాహం ములుగు జిల్లా మంగపేట్ మండలం లోని కోమటిపల్లి గ్రామంలో జరుగగా అట్టి శుభ కార్యానికి హాజరయి నూతన జంటను ఆశీర్వదించిన స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు వారితో పాటు చిలువేరు మల్లయ్య,కూరపాటి విజయ్ కుమార్, నక్క ప్రభాకర్,దాసరి నాగరాజు, పులిగిల్ల నరేష్, సొన్నాయిల సాంబరాజు ,కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గోన్నారు.

## హనుమకొండ కలెక్టరేట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న మానుకోట ఎంపీ

**హన్మకొండ కలెక్టరేట్లో రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న...... మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు:** శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలపై హనుమకొండ కలెక్టరేట్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాష్ రెడ్డి,కె ఆర్ నాగరాజు,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మరియు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మరియు ఉమ్మడి జిల్లా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి




**కేసముద్రం, ఏప్రిల్ 12, (తరంగాలు)** భవన నిర్మాణ కార్మిక సంఘంలోపని చేస్తున్న కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందన్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారం సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికుల వల్ల స్థానికంగా పెయింటింగ్ వృత్తినే నమ్ముకుని ఉన్న కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు అన్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారాన్ని సకాలంలో అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, శాశ్వత అంగవైకల్యానికి 6 లక్షలు ఇవ్వాలని, సహజ మరణానికి 500000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎ ఐ టి యు సి మండల ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, అధ్యక్షులు చొప్పరి శేఖర్ యూనియన్ సభ్యులు, దల్వాయి శ్రీను ,కిషన్ రావు, కట్కూరి శ్రావణ్ ,లైసెట్టి భాస్కర్, దండు యాకయ్య, జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ పట్నంలో పోషణ పక్షం కార్యక్రమం..





**కేసముద్రం, ఏప్రిల్ 12, ( తరంగాలు)** కేసముద్రం మండలంలోని మహమ్మద్ పట్నం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రంలో మహబూబాబాద్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శిరీష, ఆదేశాల మేరకు ఇనుగుర్తి సెక్టార్ సూపర్ వైజార్ కే. దుర్గ,శనివారం పోషణ పక్షం సందర్భంగా తల్లులకు పిల్లల పోషణం, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆకుకూరలు కూరగాయలు తింటే రక్తహీనతనం నిర్వారించవచ్చునని అన్నారు.పోషణ పక్షం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆరు నెలలు నిన్న పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి పరిధిలోపోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మహమూద్ పట్నం అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లల తల్లులకు పౌష్టికాహారం తీసుకోవడం లో ఎలాంటి ప్రయోగాలు ఉంటాయి.పిల్లల ఎదుగుదల సరిగా లేకపోవడం వలన వయసు కు తగినంత బరువు, ఎత్తు లేకపోతే పిల్లల కు అనారోగ్యం గా ఉంటారు.పిల్లలు,పెద్దలు అందరూ మంచి ఆహారం తీసుకోవాలి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ టిచర్ లు, MLHP, అంగన్వాడీ టిచర్,ఆషా, తల్లు , పిల్లలు పాల్గొన్నారు...

## అంబేద్కర్ జ్ఞాన యాత్రను విజయవంతం చేయండి

**జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు**



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 12,తరంగాలు :** ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈనెల 14వ తేదీ సోమవారం నిర్వహిస్తున్న జ్ఞాన యాత్రలో జిల్లా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు పిలుపునిచ్చారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అంబేద్కర్ అందరి వ్యక్తి, అందరి శక్తి అని కొందరికే పరిమితం చేయడం సరికాదన్నారు. అలాగే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరుపుతున్నట్లుగానే అన్నివర్గాల వారిని భాగస్వామ్యం చేస్తూ ఈ ఏడాది కూడా విజ్ఞాన యాత్రను నిర్వహిస్తున్నామన్నారు.పది విభిన్న మతాలు, 25 వేల కులాలున్న మన భారత దేశంలో కాలమాన పరిస్థితులకు, ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే గొప్పగా రూపొందించారని వారు కొనియాడారు.భారత రాజ్యంగ విలువలను వివరిస్తూ వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి హన్మకొండ అంబేద్కర్ విగ్రహం సాగే ఈ యాత్రలో దళిత, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువతతోపాటు అన్నివర్గాల ప్రజలు పాల్గొని అంబేద్కర్ మహాశయునికి నివాళులర్పించాలని డీసీసీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మారుపాక ఎల్లయ్య, రైల్వే జేఏసీ అధ్యక్షులు కోండ్ర నర్సింహారావు, మాల మహానాడు జాతీయ నాయకుడు మన్నె బాబురావు, డీబీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కదారి కుమార్, జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు పనికల శ్రీనివాస్, విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బండి అశోక్, 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకా హరిబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రోజు మణీంద్రనాథ్, మాల మహానాడు నాయకులు కాళేశ్వరపు రామన్న తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి వరి కొనుగోలు కేంద్రం లో ఫేక్ బిల్లులు తయారు చేసి మాజీమున్సిపల్ కమిషనర్ తోసంతకాలు

**మా ఇస్లాం మహిళ సంగం సభ్యులకు అన్యాయం జరిగింది. రేష్మ బేగం**





**కల్వకుర్తి,ఏప్రిల్ 12 తరంగాలు:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న స్వయంకృషి ఎస్ ఎల్ ఎఫ్ మెప్మా కల్వకుర్తి పట్టణ మహిళ సమైక్యలో 2021 నుండి 2022లో రేష్మ. రాజేశ్వరి. సరస్వతి.ఫార్మీద. హస్మ వరి కొనుగోలు కేంద్రంలో పనిచేయడం జరిగింది. ఇందుకుగాను వారికి వచ్చే కమిషన్ డబ్బులనురాకుండా కల్వకుర్తి పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు మహమూదా బేగం.కార్యదర్శి జ్యోతి. కోశాధికారి అంజలి. బుక్ కీపర్ సువర్ణ. ధనలక్ష్మి. లు నాగర్ కర్నూల్ మెప్మా డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ శ్వేత అండదండలతో ఇస్లాం మహిళా సంఘం వారిని నానా ఇబ్బందులకు గురి చేస్తూ అనరాని మాటలు అంటూ వారి మాటల ద్వారా ఆత్మహత్యలు చేసుకునే విధంగాచేస్తున్నారని2021 నుండి 2022 వరకు కరోనా కష్టకాలంలో కూడా పనిచేసిన రేష్మ. రాజేశ్వరి. సరస్వతి. ఫైమా.అస్మ.లు వరి కొనుగోలు కేంద్రంలో పని చేయలేదని రికార్డులలో వారి పేర్లు ఉన్న పేజీలను చింపి వేయడంతో తమకు అన్యాయం జరిగిందని కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో మున్సిపల్ ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు, తమకు వచ్చే కమిషన్ డబ్బులు తమకు ఇప్పించాలని వారు మీడియాను కోరడం జరిగింది.జ్యోతి,అంజలి.మహమూద బేగం,ఫేక్ బిల్స్ తయారుచేసి,కల్వకుర్తి మాజీ మున్సిపల్ కమిషనర్ తోసంతకాలు చేయించుకోవడం ఇస్లాం మహిళా సంఘం సభ్యులం ఈ విషయాన్ని కల్వకుర్తి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తముపని చేసినట్లు పూర్తి ఆధారాలు చూపించడం జరిగిందని వారు అన్నారు. కల్వకుర్తి వరి కొనుగోలు కేంద్రంలోతప్పు చేసిన వారు ఎవరైనా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని వారు కోరారు.

# వక్ఫ్ చట్టం గురించి పూర్తిగా తెలియని అవివేకి రాజవర్ధన్ రెడ్డి

**ప్రతి ఎన్నికలో పార్టీ మారే బిజెపి నాయకుడు...రాజవర్దన్ రెడ్డి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు:** తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ హామద్ ఖాన్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల క్రితం మహబూబాబాద్ లో పత్రిక సమావేశం పెట్టి, వక్ఫ్ చట్ట సవరణ బిల్లు వల్ల ముస్లింలకు లాభం జరుగుతుందని రాజవర్ధన్ రెడ్డి ప్రకటించడం ఆయన అవివేకానికి నిదర్శనం.అలాగే "త్రిపుల్ తలాక్ బిల్లు" వల్ల "ముస్లిం మహిళలకు న్యాయం జరిగిందని" చెబుతున్న రాజ వర్ధన్ రెడ్డి,మీ నాయకుడు "నరేంద్ర మోడీ వల్ల ఆయన భార్యకు ఏం లాభం జరిగిందో చెప్పాలి."ముస్లింలకు న్యాయమే చేసే ఉద్దేశం బిజెపి ప్రభుత్వానికి ఉంటే, ముస్లింలకు పార్లమెంట్ టికెట్లు ఎందుకు ఇవ్వలేదు?వక్ఫ్ సవరణ చట్టం వల్ల ముస్లింల ఆస్తులను దోచుకోవడానికి, ముస్లింలను వేధించడానికి, ముస్లింలపై దాడులకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తువుంటే, పదవుల కోసం పార్టీలు మారే మీలాంటి వాళ్ళు అనవసరంగా తప్పుడు ప్రచారం చేసి,ప్రతిపక్షాలను, వామపక్షాలను వక్ఫ్ బిల్లును వ్యతిరేకించే ముస్లింలను విమర్శించడం తగదు.రాష్ట్రంలోఉన్న అన్ని పార్టీల్లో చేరిన మీరు, ఈమధ్య కొత్తగా బిజెపిలో చేరి ముస్లిం లను విమర్శించడం, ముస్లిం సమాజాన్ని తక్కువ చేసి మాట్లాడడం మంచి పద్ధతి కాదు.దేశవ్యాప్తంగా ముస్లింల మీద, క్రిస్టియన్ ల మీద, దళితుల మీద, ఆదివాసుల మీద దాడులు జరుగుతుంటే మీకు కనపడలేదు కానీ, ఎక్కడో దూరంగా ఉన్న కాశ్మీర్ మాత్రం కనిపించిందా?ఇప్పటికైనా ఆరు నెలలకు ఒకసారి మహబూబాబాద్ కు వచ్చి, పత్రిక సమావేశాలు పెట్టి అవివేకవంతమైన పత్రిక ప్రకటనలు చేసి,ముస్లింలను తక్కువ చేసి మాట్లాడడం మానుకోండి.అసలు వక్ఫ్ అంటే ఏమిటో, దాని నియమాలు ఏమిటో, మొదలు తెలుసుకోండి.ముస్లిం సమాజం బాగుకోసం స్థాపించుకున్న "వక్ఫ్ బోర్డు" లో ముస్లిమేతరులు సభ్యులుగా ఎందుకు ఉండాలో చెప్పండి.గతంలో రెండుసార్లు మీరు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తే, మహబూబాబాద్ నియోజకవర్గంలో ముస్లింలు మీకు ఓట్లు వేసిన సంగతి మర్చిపోకండి.అన్ని మతాల వారు కలిసిమెలిసి ఉంటున్న మహబూబాబాద్ లో మీ అవివేకమైన మాటలతో మతాల మధ్య చిచ్చు పెట్టకండి.

# మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ ఓనర్ సురేష్ దారుణ హత్య





**-గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో దాడి**

**-కుటుంబ కలహాలా లేదా పాత కక్షలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న టూ టౌన్ పోలీసులు**

**నల్గొండ ఆర్సి,ఏప్రిల్ 12,తరంగాలు** నల్గొండ పట్టణానికి చెందిన రామగిరి లో ఉన్న గీతాంజలి కాంప్లెక్స్ మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ ఓనర్ సురేష్(37) ను గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో శుక్రవారం రాత్రి 10:30 గంటల సమయంలో దాడి చేశారు. అతి కిరాతకంగా గుండెల్లో పొడిచి మెడ పైన వేట కత్తులతో దాడి చేసి హత్య చేశారు.టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరం లోనే ఈ ఘటన చోటు చేసుకుంది. నకిరేకల్ కు చెందిన గద్దపాటి సురేష్ (37)నల్లగొండ పట్టణం రామగిరి నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు దగ్గరలోనే గీతాంజలి అపార్ట్ మెంట్ లో ఓ షాప్ ను అద్దెకు తీసుకుని మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ ను నిర్వహిస్తున్నాడు. రాత్రి 10.45గంటలకు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి, ఫొటోలు ప్రింట్ వేయాలని అడగారు. ఫొటోలు పంపగానే, ప్రింట్ వేద్దామని సురేష్ మిషన్ దగ్గరకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దుండుగులు ఒక్కసారిగా సురేష్ పై తన వెంట తెచ్చుకున్న వేట కత్తులతో దారుణంగా గుండెలో, మెడపై నరికారు.ఈ క్రమంలో బాధితుడు కూడా తప్పించుకునే ప్రయత్నం చేసినా, వీలుపడక పోవడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. సమాచారం తెలుసుకున్న వెంటనే డీఎస్పీ శివరాంరెడ్డి, ఎస్ఐ.యత్ర సైదులు హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబీకులకు అప్పగించారు.

**పథకం ప్రకారమే..**

దుండగులు గద్దపాటి సురేష్ ను చంపడానికి కొన్ని రోజులనుంచే పక్కా ప్రణాళిక వేసినట్లు తెలుస్తోంది. పథకం ప్రకారమే ముందుగానే కలర్ ల్యాబ్ లో సీసీ కెమెరాలకు సంబంధించిన కేబుల్ కట్ చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో చుట్టు పక్కల ఉన్న షాపులు బంద్ చేయడం, అదే సమయంలో సురేష్ ఒక్కడే ల్యాబ్ లో ఉండటం దుండగులకు కలిసి వచ్చింది. అయితే సురేష్ మిర్యాలగూడ, చిట్యాలలో ఉన్న కలర్ ల్యాబ్ లలో వాటా దారుడిగా ఉన్నాడు. ఆర్థిక లావాదేవీలా, ఏమైనా వివాహేతర సంబంధాలు ఉన్నాయా..? అంత రాత్రి సమయంలో చుట్టు పక్కల షాపులు మూసి ఉండి, సురేష్ ఒక్కడే ల్యాబ్ లో ఉన్నారని దుండుగులకు ఎవరు సమాచారం అందించారు..? పాతకక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# వనజీవి రామయ్య మృతి వృక్ష సంపదకు తీరని లోటు

**-రామయ్య కు నివాళీలు అర్పించి.రామయ్య గుర్తుగా మొక్కను ఇచ్చాను.**

**-నేల రాలిన వృక్షం....**

**-వనజీవి రామయ్య మరణం ప్రకృతికి తీరని లోటు.**

**-హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు....దైద వెంకన్న.**

**-వనజీవి రామయ్య తో నాకు ఉన్న అనుబంధం (8 సంవత్సారాలు) మరువలేనిది.**


**-మార్చి 6న రామయ్య దంపతులకు మొక్క ఇచ్చిన దృశ్యం.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు:** వనజీవి రామయ్య మృతి ప్రకృతి కి తీరని లోటు అని.వారి మరణ వార్త విని ద్విగ్భ్రాంతికి గురికావడం జరిగింది. వనజీవి రామయ్య లేక పోవడంతో ప్రకృతి కూడా కన్నీరు పెట్టుకుంది.వృద్ధ వయస్సులో కూడా చెట్లే పెంపకమే లక్ష్యంగా భావించి, చెట్ల సంరక్షణ కోసం తన జీవితన్నె త్యాగం చేసి.నేటి తరం గుర్తుపెట్టుకుని, ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటి అభివృద్ధికి పాటుబడినప్పుడే వారి ఆశయానికి నిదర్శనమని అన్నారు. వనజీవి రామయ్య కి నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య దంపతులు.కొట్టు సాంబయ్య.వరంగల్ ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్

**మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మునగలవీడు మాజీ సర్పంచ్... నల్లని నవీన్ రావు.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు:** నెల్లికుదురు మండలం, లాస్య తండాకు చెందిన గుగులోత్ జగన్ కూతురు శిరీష- నరేష్ ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవితమ్మ పంపించిన పట్టు వస్త్రాలను అందించిన మునిగలవీడు గ్రామ మాజీ సర్పంచ్, బారస పార్టీ జిల్లా నాయకులు నల్లాని నవీన్ రావు,యూత్ జిల్లా నాయకులు నల్లాని ప్రవీణ్ రావు, గడ్డి సీతారాములు. తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమం

**గృహప్రవేశం కార్యక్రమం పాల్గొన్న.....ఎమ్మెల్యే డా"మురళీ నాయక్, ఉమా మురళి నాయక్ దంపతులు.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు:** మహబూబాబాద్ మున్సిపల్, బైపాస్ రోడ్డు ప్రాంగణంలో తెలంగాణ జోన్ రైల్వే చీఫ్ ఇంజనీర్ భూక్యా మోతిలాల్ గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా"మురళీ నాయక్ -మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా"ఉమా దంపతులు.వారితో పాటు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నల్గొండ ను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి





## నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆర్సీ, ఏప్రిల్ 12,తరంగాలు:** నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని, ఇక్కడి వాతావరణం, నీటి వసతులు, నూతన పంటల సాగు ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ ను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఫాక్స్ నట్ మఖాన ప్రయోగాత్మక సాగును ప్రారంభించారు. రైతులు బాగుపడేందుకు ఒకే పంట పై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలని కలెక్టర్ సూచించారు .ఒకే పంటను సాగు చేయడం వల్ల కరువు లేదా తెగులు వంటివి సోకినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా నష్టపోకుండా పంటల మార్పిడి పాటించినట్లయితే ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సాధారణ పంటలు కాకుండా కొత్తరకం పంటలు సాగు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా నుండి 4 వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందాన్ని గత మార్చిలో బీహార్ రాష్ట్రంలోని దర్భంగ మఖాన స్టేషన్ పంపించడం జరిగిందని, ఈ బృందం అక్కడ మఖాన సాగు గురించి విత్తనం మొదలుకొని పంట కోత వరకు అన్ని విషయాలను అధ్యయనం చేసి ఇక్కడి రైతులతో వారి అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలో మఖాన సాగులో భాగంగా ప్రయోగాత్మకంగా కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ముందుగా ఒక ఎకరం విస్తీర్ణంలో మఖాన సాగును చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇందుకు 10 కిలోల విత్తనం వాడడం జరుగుతున్నదని, రెండు ,మూడు నెలల్లో ఈ విత్తనం ఒక ఎకరం క్షేత్రానికి తరలించనున్నట్లు తెలిపారు. పూర్తి సాంకేతికంగా పండించనున్న మఖాన సాగులో భాగంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రం తో పాటు, కట్టంగూర్ రైతు ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో 3 ఎకరాలలో, నకిరేకల్ నియోజకవర్గంలో 2 ఎకరాలు, కొండమల్లేపల్లి లో 4 ఎకరాలలో మఖాన సాగును చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు .అయితే చాలామందికి మఖాన సాగు బీహార్ లాంటి రాష్ట్రంలో మాత్రమే వాతావరణం అనుకూలంగా ఉంటుందని, నల్గొండ జిల్లాలో వాతావరణం అనుకూలంగా ఉంటుందా? లేదా? అనే అపోహలు ఉన్నాయని ,వీటిన్నింటిని పక్కనపెట్టి నూతన పంటల సాగుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా తాము తొలిమెట్టు ఎక్కినట్లుగా భావిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ మఖాన పంటలో భాగంగా 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే మఖాన ప్రాసెసింగ్ యూనిట్ ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. అలాగే కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ సహకారంతో మహిళా బజార్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. నల్గొండ జిల్లా సాధారణ పంటలతో పాటు, వివిధ రకాల కొత్త పంటలను సాగు చేసేందుకు ఇక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ,వాతావరణం తో పాటు, మరిన్ని నీటి పారుదల సౌకర్యాలు రానున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు , రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునీకరణను రైతులు అనుసంధానం చేసుకొని నూతన వంటలు పండించేందుకు కొత్త వంగడాలను పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే వ్యవసాయంలో వస్తున్న నూతన పద్ధతులపై రైతులకి కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం తో పాటు, కొండమల్లపల్లిలో ఉన్న కెవికె క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని , జిల్లా యంత్రాంగం తరపున ఇకపై క్షేత్రస్థాయిలో సందర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు . ఆర్గానిక్ వ్యవసాయంపై ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నందున ఆర్గానిక్ వ్యవసాయంపై అవకాశాలు, ముఖ్యంగా కూరగాయలు, బత్తాయి,నిమ్మ వంటివి పండించేందుకు తక్కువ ఎరువుల వినియోగం ,ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులను క్షేత్రస్థాయి అధ్యాయానికి పంపిస్తామన్నారు. అలాగే కొండమల్లేపల్లిలో బత్తాయి, నిమ్మ శాస్త్రీయ పరంగా అధిక దిగుబడుల సాధనకు పరిశోధన చేస్తున్నారని, రైతులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప సాగర్ లో ఉన్న వ్యవసాయ పరిశోధన క్షేత్రం దేశంలోఎక్కడా లేనివిధంగా లక్ష తొమ్మిది వేల క్వింటాల్ల నూతన విత్తన ఉత్పత్తిని చేపడుతున్నదని, ఎంతోమంది విద్యార్థులను చదివిస్తున్నదని అన్నారు .రైతులు వరి పైనే కాకుండా ఆరుతడి, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలన్నారు . ఉదాహరణకు జామ పంటతో కిలో 300 రూపాయల వరకు ఆదాయం అర్జించే అవకాశం ఉందని, రైతులు పంటలకు సంబంధించి కొత్త ప్రయోగాలు చేయాలని ,అయితే వారంతకు వారే ప్రయోగాలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని ,ఇందుకు కంప సాగర్, కొండమల్లేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రాల సహకారం తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ ప్రాంతం కాలువల కింద సేద్యం చేస్తున్నారని, రెండో పంటకు కూడా ప్రభుత్వం నీరు ఇస్తున్నదని, అయితే వీటిని ఊరికే ఉపయోగించుకోకుండా వివిధ రకాల కొత్త పంటలను పండించేందుకు రైతులు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు .అయితే కొత్త పంటలు పండించడం వల్ల వచ్చే దిగుబడిని మార్కెట్



చేసుకునేందుకు రైతుల సందేహాల పరిష్కారంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలతో మాట్లాడి రైతు బజార్లు, ఆర్గానిక్ బజార్లను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ శాసనసభ్యులు, కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కేంద్రం అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం ,మహిళల సాధికారత పట్ల మక్కువ చూపుతున్న జిల్లా కలెక్టర్ వ్యవసాయంలో కొత్త పద్ధతులు తేవడంతో పాటు, మఖాన సాగుకు బీహార్ ఉత్తరప్రదేశ్ కు జిల్లా శాస్త్రవేత్తలను పంపించి ఇక్కడ పండించేందుకు చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రాథమికంగా మఖాన సాగును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు వరి పైన ఆధారపడకుండా, బహుళ పంటలు పండించాలని ,మన ప్రాంతం తో పాటు, దేశంలో ఉన్న వివిధ రకాల పంటలను ఆహ్వానించాలని, కొత్త పంటలు, వంగడాలను పండించాలన్నారు. ముఖ్యంగా మఖానాకు సంబంధించి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, 250 గ్రాముల పాకెట్ 300 రూపాయలకు అమ్ముతున్నారని, ఈ మఖాన షుగర్ పేషెంట్లకు బాగా ఉపయోగపడుతుందని, ఆహారపు అలవాట్ల వల్ల షుగర్ ను తగ్గించుకోవచ్చని, ముఖ్యంగా మనం ఆచరించే పద్ధతులు, ఆహారపు అలవాట్ల వల్ల వయసును పెంచుకునే ఆస్కారం మనిషికీ ఉందని, కట్టంగూరు రైతు ఉత్పత్తి కేంద్రం ద్వారా 3 ఎకరాలలో మఖాన సాగుకు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, కంప సాగర్ హెడ్ లింగయ్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పంటలను పరిశీలించారు .అంతేకాక మొక్కలు నాటి, మఖాన సాగు విత్తనాలను వ్యవసాయ క్షేత్రంలో చల్లారు.

# గాయత్రీ గార్గేయ కోల్డ్ స్టోరేజ్ ప్రవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవం.

ఖమ్మం జిల్లా కేంద్రం, ప్రకాష్ నగర్ లో నూతనంగా గాయత్రీ గార్గేయ కోల్డ్ స్టోరేజ్ ప్రవేట్ లిమిటెడ్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన...... మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రఘురామ్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"మురళీ నాయక్.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు:** కోల్డ్ స్టోరేజీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళీధర్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా "ఉమా మురళీ నాయక్, నాయకులు,మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలీల్,మహబూబాబాద్ మాజీ ఫ్లోర్ లీడర్ సర్నపు సోమయ్య,నాయకులు ఎడ్ల రమేష్,జమీల్, ప్రభాకర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయాన్ని దర్శించుకున్న మహబూబాబాద్ టిడిపి శ్రేణులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 తరంగాలు:** మహబూబాబాద్ మండలం,అయోధ్య గ్రామంలో సుతారపు వెంకటనారాయణ టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఆద్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్ మరియు వారి సతీమణి కోండపల్లి రామచంద్రమ్మ ఎక్స్ ఎంపీటీసీ ,ప్రెమ్ చంద్ వ్యాస్ టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి సందర్శించి పూజలు నిర్వహించారు .

# 10 సంవత్సరాల పాలనలో ప్రజలకోసం ఏం చేశారు...

**-శ్వేతపత్రం విడుదల చేసి రజతోత్సవం సభను నిర్వహించండి...**

**-మా కార్యకర్తలు సింహాలవలె కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటారు...**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు...**

**వర్ధన్నపేట ప్రతినిధి,ఏప్రిల్ 12, తరంగాలు :** పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించి బంగారు తెలంగాణ అని గాలిలో మెడలు కట్టి తెలంగాణకు చిప్పను మిగిల్చి వేలకోట్ల సంపాదించుకున్నారు మీరంటూ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఫైర్ అయ్యారు.వర్ధన్నపేట పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ పాలనలో దోచుకున్న సొమ్మంతా ఫామ్ హౌస్ లల్లో దాచుకొని ప్రజలు తిరగపడితే ఫామ్ హౌస్ నుండి బయట తిరగడం మానేశారని అన్నారు. ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే ఓర్వలేక ప్రభుత్వం కూలిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాక్కులు చవాక్కులు పేల్చకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని, మీరు నిర్వహించే రాజతోత్సవం సభ కు ముందు శ్వేత పత్రం రిలీజ్ చేసిన తర్వాత సభ జరుపుకోవాలని అన్నారు. టి.ఆర్.ఎస్ నుండి బి.ఆర్.ఎస్ గా మారినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మీ పార్టీ మనుగడ లేకుండా పోయిందని ఆయన అన్నారు. అప్పుల్లో కూరుకుపోయిందని ప్రజాప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రాన్ని గాడిన పెట్టె ప్రయత్నం చేస్తూ పేద మధ్య తరగతి యువతకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రజా రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సబబు కాదని అన్నారు. ఆకేరు వాగును పట్టించుకోకుండా గాలికి వదిలేసిన మీరు ఈ రోజు ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ ద్వారా నీటిని తీసుకొచ్చానని గొప్పలు చెప్తూ రైతులను మోసం చేసిన చరిత్ర దయాకర్ రావు దని,



రజతోత్సవం సభకు కాంగ్రెస్ కార్యకర్తలు బి.ఆర్.ఎస్ సభకు వస్తే తీసుకు రండి అంటూ మాజీ మంత్రి అనడం సిగ్గుచేటని అన్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తలు సింహాల వలే పార్టీని బలంగా మారుస్తారని ఇలాంటి మాటలని ఉపేక్షించరని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిలను జరుపుకోవడం కాదు ఆయన పోరాటాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**నల్లబెల్లి / ఏప్రిల్ 12 తరంగాలు:**
కుల,మత ఆధారిత అసమానతలను నిర్మూలించడంలో ఆయన చేసిన పోరాటాలకు నివాళిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని. ఏప్రిల్ 14న(1891 ఏప్రిల్ 14 1956 డిసెంబర్ 06) ఆయన జన్మదినం సందర్భంగా జరుపుకుంటారు. 2015 నుండి దీనిని భారతదేశంలో అధికారిక సెలవుదినంగా ప్రకటించారు. న్యూఢిల్లీలోని భారత పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించడానికి రాష్ట్రపతి, ప్రధానమంత్రితో సహ దేశంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు పాల్గొంటారు. సమాజంలో తమ అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషికి దళిత వర్గానికి చెందిన ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతారు.రాజ్యసభ సభ్యుడైన భారతీయ రాజకీయ నాయకుడు అంబేద్కర్ లోక్‌సభలో కూడా స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నించారు. భారతదేశంలో అంబేద్కర్ జయంతి అంబేద్కర్ జయంతి లేదా భీమ్ జయంతిని ఏప్రిల్ 14 న జరుపుకుంటారు . స్వతంత్ర భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులలో ఒకరిగా గుర్తింపు పొందిన వ్యక్తి జన్మదినం, కులం మరియు మతం ఆధారంగా దేశ పౌరులలో ఉన్న అసమానతలను నిర్మూలించడానికి పోరాడారు. అంబేద్కర్ జయంతిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటారు. స్వతంత్ర భారతదేశంలో స్వేచ్ఛ ,సమానత్వాన్ని ఆస్వాదించగలిగే ఉత్సాహవంతులైన దళితులు దురాగతాల నిరోధక చట్టం అమలు చేసినప్పటి నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (డబ్ల్యూ ఐ పి ఓ) ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అంబేద్కర్ జయంతిని ఒకసారి జరుపుకున్నారు. భారతదేశం వెలుపల భారత మిషన్లు మరియు పోస్టులు నిర్వహించిన కార్యక్రమాల శ్రేణితో అంబేద్కర్ జయంతిని అధికారికంగా భారతదేశం వెలుపల కూడా జరుపుతారు. బాల్యములో అంబేద్కర్ సమస్యమెహర్లను అస్పృశ్యులుగా పరిగణించడం వలన అంబేద్కర్ బాల్యం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు. వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టేవారు. మిగతా కులం వాళ్ళకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్ళు తాగాలంటే ప్యూన్ (కార్మికుడు) వచ్చి ఇచ్చేవాడు. అతను లేకపోతే పిల్లలు నీళ్ళు తాగే అవకాశం వుండేది కాదు. ఈ దుస్థితిని అంబేద్కర్ క్లుప్తంగా –"ప్యూన్ లేడు కనుక నీళ్ళు లేవు" అని వివరించాడు. డబ్బులు చెల్లించే స్తోమత వున్నా సేవలు అందిచేవాళ్ళు ముందుకు రాకపోవడం వలన (మంగలి మహార్లని, చాకలి వీరి బట్టలనూ ముట్టుకునేవారు కాదు) అతని సోదరులే ఇంట్లో బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించుకోవడం చేసుకునేవారు. అంబేద్కర్ తొమ్మిది సంవత్సరాల వయసులో మాసూర్ నుండి గోరేగావ్ కి ప్రయాణం చేయడానికి ఎడ్లబండి వాళ్ళు ఎవ్వరూ (అస్పృశ్యులని) ముందుకురాకపోతే, మసూర్ స్టేషన్ మాస్టర్ సహాయంతో బండివాడికి రెండింతలు కిరాయి ఇచ్చి



బండివాడు వెనుక నడువగా అంబేద్కర్ సోదరులే సొంతగా బండి నడుపుకుని వెళ్లడం వంటి ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నాడుడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచనలు: యువతకు స్ఫూర్తిదాయకం దేశంలోకి తీసుకువచ్చిన సామాజిక–ఆర్థిక మార్పుల కారణంగా అంబేద్కర్ గొప్ప గౌరవం ,గుర్తింపు పొందారు. ఆయన రాసిన అనేక రచనలు మరియు గ్రంథాలను ప్రభుత్వం ప్రచురించింది. వీటిలో భారతదేశంలో కులాలు (వాటి యంత్రాంగం, పుట్టుక మరియు అభివృద్ధి), హిందూ మతంలో చిక్కులు, బ్రిటిష్ ఇండియాలో ప్రాంతీయ ఆర్థిక పరిణామం, కుల నిర్మూలన, పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన తోపాటు మరెన్నో ఉన్నాయి. అంబేద్కర్ చట్టం, రాజకీయ శాస్త్రం మరియు ఆర్థిక శాస్త్రాలను బాగా నేర్చుకున్న వ్యక్తి అంతే కాకుండా ఒక తత్వవేత్త మరియు గొప్ప వక్త కూడా.అంబేద్కర్ కు నివాళిగా మరియు కుల వివక్షను తొలగించే ప్రక్రియలో ఆయన ఎదుర్కొన్న పోరాటాలు , కష్టాల గురించి యువ తరానికి అవగాహన కల్పించడానికి అనేక సినిమాలు మరియు నాటకాలు నిర్మించబడ్డాయి. ఆయన శౌర్యం మరియు పోరాటాలను ఇప్పటికీ పుస్తకాలు, నాటకాలు, సినిమాల మాధ్యమం ఇప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటుంది. అంబేద్కర్ జయంతిని జరుపుకోవడానికి గల కారణాలలో ఒకటి, ఈ రోజున డాక్టర్ అంబేద్కర్ వీరోచిత కార్యాలను గుర్తుచేసుకోవడం ద్వారా యువతకు ఇప్పటికీ ఆదర్శనీయం అంబేద్కర్ జయంతి: డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ యొక్క అమర స్ఫూర్తికి నివాళి.

తన జీవితంలో తొలినాళ్ల నుండే తనకు, తన కుటుంబానికి, తన కులానికి చెందిన వ్యక్తులకు వ్యతిరేకంగా వివక్షను చూసిన అంబేద్కర్, ప్రజల హక్కుల కోసం పోరాడటానికి సమాజంలో వారికి తగిన గౌరవం హక్కును కల్పించడానికి ఏదైనా చేయాలని నిశ్చయించుకు మహోన్నతమైన వ్యక్తి.

బొంబాయి హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నప్పుడు అంబేద్కర్ అంటరానివారి అభ్యున్నతి మరియు అభ్యున్నతి కోసం ఒక సంస్థను స్థాపించారు. దేశంలోని దళిత సభ్యులపై జరుగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా సమాజంలోని ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన అనేక ఉద్యమాలు మరియు ఊరేగింపులకు ఆయన నాయకత్వం వహించారు. ఈ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడటానికి వారికి అవగాహన కల్పించడానికి ఆయన ప్రయత్నించారు. ప్రజా తాగునీటి వనరులను తెరవడం కోసం పోరాటంతో అంబేద్కర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు . దళితుల కోసం అనేక ఇతర హక్కుల కోసం పోరాడటానికి అనేక ఉద్యమాలను నిర్వహించారు. హిందూ దేవాలయాలలోకి దళితుల ప్రవేశ హక్కు కోసం పోరాడారు. దళిత సమాజానికి చెందిన అనేక మంది ఆయన లక్ష్యాన్ని అనుసరించారు. ఈ ప్రజల మద్దతుతో అంబేద్కర్ ఈ దిశలో గొప్ప విజయాన్ని సాధించారు. వెనుకబడిన తరగతికి చెందిన ప్రజలు ఇప్పటికీ ఆయనను తమ ఆదర్శంగా భావిస్తారు మరియు ఆయన సిద్ధాంతాలను స్వీకరించడానికి ప్రయత్నిస్తారు. ఈ ప్రజలు అంబేద్కర్ జయంతిని జరుపుకోవాల్సిన రోజుగా భావిస్తారు.అంబేద్కర్ జయంతి అనేది మన గొప్ప రాజకీయ నాయకుడి మంచి పనులను గుర్తుచేసుకునే రోజు, ఆయన ఒక చరిత్రకారుడు, ఉపాధ్యాయుడు, రచయిత, సంపాదకుడు మరియు వక్త కూడా. అన్నింటికంటే మించి, ఆయన ఒక గొప్ప ఆత్మ, ఆయన కేవలం ఉన్నతంగా, ప్రకాశించడమే కాకుండా, తన చుట్టూ ఉన్నవారికి వారు అర్హులైన వాటిని పొందడానికి కూడా సహాయం చేశాడు.అంబేద్కర్ తండ్రి మరియు పూర్వీకులు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యంలో పనిచేశారు.అయినప్పటికీ, వారి కులం కారణంగా వారిని అంటరానివారిగా పరిగణించారు. అతను పాఠశాలకు వెళ్ళినప్పటికీ, ఉన్నత కులాలకు చెందిన విద్యార్థులతో కూర్చోవడానికి అతనికి అనుమతి లేదు. దళిత తరగతికి చెందిన ఇతర పిల్లలతో పాటు, అతన్ని విడిగా కూర్చోబెట్టి, దారుణంగా చూశారు. అతని చుట్టూ ప్రతిచోటా వివక్ష ఉంది. పాఠశాలలో మరియు సాధారణంగా సమాజంలో ఈ వివక్ష అతను పెద్దయ్యాక దళితుల హక్కుల కోసం పనిచేయడానికి ప్రేరణనిచ్చింది.ఆ కాలంలోని ఓషో, ఒబామా వంటి అనేక మంది ప్రభావవంతమైన, విద్యావంతులైన వ్యక్తులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషిని, ఆయన ఆలోచనలను గుర్తించి ప్రశంసించారు.

భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పిగా, సామాజిక సంస్కర్తగా, మరియు ఒక రాజకీయ నాయకుడిగా దేశం కోసం ఎంతో కృషి చేశారు. ఆయన రాజ్యాంగం యొక్క ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారు మరియు సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడారు.

**రొట్టె సురేష్**
**న్యాయకళశాల విద్యార్థి**

# దమ్ముంటే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించండి

**లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే దేనికైనా రెడీ**
**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 12 తరంగాలు:**
లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఒక్కరు కూడా గెలవరని, దమ్ముంటే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాల్ విసిరారు.శనివారం వర్ధన్నపేట పట్టణం లోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమ్మేశానికి ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అసమర్థ పాలనకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడమే అని హెద్దేవచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి సీఎం ఎన్టీఆర్ పాలనలో రకాలను మాఫీ చేసి,30 రూపాయలతో పెన్షన్ లు ఇచ్చాడని తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ గా మారిస్తే నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కరువు తో అల్లాడుతుందని అన్నారు. తెలంగాణలో స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. అనంతరం కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసి 27న నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ కు భారీ గా జన సమీకరణ చెయ్యాలని మండల ముఖ్య నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల వితరణ



**జగిత్యాల ,ఏప్రిల్ 12 తరంగాలు:**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఉషోదయ యూత్ ఆధ్వర్యంలో కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్న అంజన్న స్వాములకు చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా అంజన్న స్వాములకు అరటిపండ్లు, మజ్జిగ ప్యాకెట్లు , వితరణ చేయడం జరిగింది. అంజన్న స్వాములు పాదయాత్ర చేసుకుంటూ శ్రీరామ జయరామ జయ జయ రామ నినాదాలతో పాదయాత్ర కొనసాగించడం జరుగుతుంది. కార్యక్రమంలో అనుమల్ల రాజ్ కుమార్ , రాజశేఖర్, అత్తినేని సురేష్, కర్నే రాకేష్ (జానీ) బొమ్మకంటి,ఉమేష్,సోమ శ్రీను రేపాక రమేష్, జలంధర్,గోగికర్ హరీష్ తదితరులు ఉషోదయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# శంఖం పూల టీ మన ఆరోగ్యం పదిలం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 12 తరంగాలు:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( కొత్తగూడెం) ప్రతిరోజు శంఖం పూల టీ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా ఈ టీతో రక్తం శుద్ధి అవుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం లోపలి నుండి శుభ్రంగా మారుతుంది. మరియు తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. చక్కెర స్థాయిలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతోంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి సురక్షితంగా ఉంటుంది. గాయాలు మరియు గాయాలు ఉన్నవారు ఈ టీని ప్రతిరోజూ తాగితే, వారు త్వరగా నయమవుతారు. మీరు శంఖం పూల టీ నుండి ఇలా అనేక ప్రయోజనాలను పొందవచ్చు.శంఖం పూల టీ తయారుచేసే విధానం.. ముందుగా స్టవ్ మీద ఒక గిన్నె పెట్టి అందులో నీరు పోసి మరిగించాలి. నీరు తిరుగుతున్నప్పుడు, శంఖం పూలను అందులో వేయాలి. ఇది నీటిని నీలం మారుస్తుంది. 2 నిమిషాలు ఇలా మరిగించాలి. తరువాత, సామాను ఆపి, మరిగించిన నీరు వేయాలి. దానికి నిమ్మరసం మరియు తేనె కలపండి. దీనితో శంఖం పూల టీ తయారు చేస్తారు. గోర్లు వేడిగా ఉన్నప్పుడు దీన్ని తాగండి.రోజుకు ఒకసారి ఇలా తాగితే సరిపోతుంది.

# అవినీతి భారతం వద్దు నవభారత నిర్మాణం ముద్దు.

**యువత మేలుకో దేశాన్ని కాపాడుకో.**
**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి.**
**అవేర్ సంస్థ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పూజ్యశ్రీ పీకేఎస్ మాధవన్ జీ.**

**మహేశ్వరం,ఏప్రిల్ 12 తరంగాలు:**
అవినీతి నిర్మూలనలో యువత నడుం బిగించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల పరిధిలోని అవేర్ భగవతిపురంలో అవినీతి–న్యాయవ్యవస్థపై నిర్వహించిన సెమినార్ లో అవేర్ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పూజ్య శ్రీ పీకేఎస్ మాధవన్ జీ, గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ప్రభుత్వాలు మారినా అవినీతి మాత్రం మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ పెద్దల వద్ద పారదర్శకత లేకపోవడం వలన అధికారం ఎక్కడ ఉంటే అక్కడ అవినీతి రాజ్యమేలుతుందని ఆయన పేర్కొన్నారు. ఎవరైతే అవినీతికి పాల్పడితే వారి ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయాలని ఆయన తెలిపారు. అవినీతి నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని ఆయన




కోరారు. అవేర్ సంస్థ చైర్మన్ పి కే ఎస్ మాధవన్ జీ అవేర్ సంస్థ ద్వారా అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఆయన ఎన్నో విశేష సేవలను అందిస్తున్నాడని ఆయన కొనియాడారు. న్యాయవ్యవస్థలో ఒకే కుటుంబానికి చెందిన వారు జడ్జీలుగా కొనసాగుతున్నారని అందువల్లనే దేశంలో విపరీతంగా అవినీతి పెరిగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. సమాజంలో ప్రతి మనిషికి ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నప్పుడే సమాజం అభివృద్ధి వైపు పయనిస్తుందని ఆయన పేర్కొన్నారు. అవినీతి నిర్మూలన కోసం ఎక్కడో ఒక దగ్గర అవినీతి కీ చరమగీతం పాడాలని ఆయన అన్నారు. ఈ దేశ వ్యవస్థను మొత్తం పెట్టుబడి దారి వ్యవస్థ శాసిస్తుందని ఆయన చెప్పారు. అవినీతి నిర్మూలన కార్యక్రమాలు అవేర్ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పూజ్యశ్రీ పీకేఎస్ మాధవ్ జీ విశ్వవిద్యాలయం నుండి మొదలు కావాలని ఆయన ఆకాంక్షించారు. అవినీతి నిర్మూలన కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని మార్చే శక్తి ఒక యువతలోనే ఉందని ఆ యువతనే అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నాగేశ్వరరావు, సంస్థ లీగల్ పరిశోధక న్యాయవాది పి. క్రాంతి కిరణ్, డైరెక్టర్ జనరల్ రాజావర్ధన్ రెడ్డి, అరుణ్, తరుణ్, వెంకట్ రెడ్డి, ఎస్టేట్ మేనేజర్ వెంకన్న, తుమ్మలూరు మాజీ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్య యాదవ్, అవేర్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.